తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
13 నవంబర్ 2025
పేజీలు : 10
Follow :

# దేశ సమైక్యతకు ప్రతీక
# వల్లభాయ్ పటేల్



- ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి
- ఐబి నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థులతో పాదయాత్ర
- ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (జనం సాక్షి)**
దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలో ఐక్యత మార్చ్ ఘనంగా జరిగింది. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ఈ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి పొడుగునా 'వందేమాతరం 'జైహింద్' నినాదాలతో మిగతా 2లో..



# రైతులకు సకాలంలో డబ్బులు అందాలి

- ధాన్యం దిగుమతి చేయడంలో మిల్లర్లు వేగం పెంచాలి
- తాసిల్దార్లు తరచూ రైస్ మిల్లును తనిఖీ చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, నవంబర్ 12(జనం సాక్షి):**
వడ్లు అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కొల్చారం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సత్యసాయి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు వంటి అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలపై ఆయన ఆరా తీశారు. రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. ఏ లారీ కూడా 24గంటలకు మించి వెయిటింగ్‌లో ఉండకూడదని అందుకు తగ్గట్టుగా రైస్ మిల్లర్లు హమాలీలని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం వరిగుంతం మిగతా 7లో..

# కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి



**టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**

**కొండాపూర్ నవంబర్ 12 (జనం సాక్షి)**
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండాపూర్, గొల్లపల్లి గ్రామాలలో తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరై పిఏసిఎస్ డైరెక్టర్లు మాణిక్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయిం చాలన్నారు. ప్రభుత్వం ప్రకటంచిన మద్దతు ధరను పొందాలనీ, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వైప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, తహసీల్దార్ అశోక్, ఎఓ గణేష్,ప్రేమ్ రాజ్, నాయకులు నర్సింహారెడ్డి, నర్సింలు, ప్రభుదాస్, శ్రీనివాస్ గౌడ్, అశోక్,రాజు, సొసైటీ డైరెక్టర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పాదయాత్రకు పేట లాయర్ల సంఘీబావం



**నారాయణపేట నవంబర్ 12(జనం సాక్షి):**
సంరక్షణ చట్టం అమలు కొరకు అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చలో హైదరాబాద్ పేరిట పాదయాత్ర ప్రారంబించారు. వాటి బాదయస్త్రకు బుధవారం నారాయణపేట బార్ అసోడి ఆధ్వర్యంలో న్యాయవాదుల ప్రారంభమైన న్యాయవాదలంతా పాదయాత్రకు ఎదురేగి కొత్తకోటలో కలిసి సంఘీభావం తెలిపారు. ర్యాలీకి బయలుదేరిన నారాయణపేట న్యాయవాదులు. ఫ్రెండ్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ పిలుపుమేరకు జోగులాంబ శక్తిపీఠం నుండి అడ్వకేట్ ప్రొడక్షన్ యాక్ట్ అమలు కొరకై బయలుదేరిన హైదరాబాద్‌కు బయలుదేరిన మిగతా 2లో..

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**చిన్నంబావి నవంబర్ 12 జనం సాక్షి**
చిన్నంబావి మండల కేంద్రంలో మార్కెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో ఎన్ని ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులను ఆరా తీయగా 9500 ఎకరాల్లో సాగు చేసినట్లు బదులిచ్చారు. అనంతరం ఓ రైతు తెచ్చిన మొక్కజొన్న పంట ధాన్యంలో తేమను స్వయంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పలువురు రైతులు మాట్లాడుతూ తమకు మొక్కజొన్న పంటను విక్రయించేందుకు చిన్నంబావిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం దూరం అయిందని, అయ్యవారిపల్లిలో మరో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. మిగతా7లో

## న్యాయవాదుల పాదయాత్రకు పేట లాయర్ల సంఘీబావం

న్యాయవాదుల ర్యాలీకి సంఘీభావం తెలి పారు. సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్గౌడ్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఉపాధ్యక్షుడు నందు నామాజీ, సీనియర్ న్యాయ వాదులు మల్లికార్జున్ ఎస్ నారాయణ విజయభాస్కర్ రెడ్డి కురుమన్న గౌడ్ కృష్ణ గౌడ్ వినోద్ కుమార్ రవికుమార్ మోహన్ యాదవ్ మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద రక్షణ చట్టం ఏర్పాటు కొరకు చాలా సంవత్సరాలుగా రాష్ట్రం లోని లోని న్యాయవాదులు పోరాడుతున్నారని, ఇప్పటికైనా ఆ చట్టం అమలు కొరకు చట్టం ఏర్పాటు కొరకు ఉన్న అడ్డంకులను తొలగించాలనే డిమాండ్ చేశారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**నిజాంపేట్ నవంబర్ 12 (జనం సాక్షి)**
మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రవి గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమా లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను, సుదర్శన్ బాబ్యానాయక్, పుట్టి సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నాయకుడి మృతికి మంత్రి శ్రీహరి సంతాపం



**మాగనూర్ నవంబర్ 12 (జనం సాక్షి)**
మాగనూర్ మండలం నేరెడ్గం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్ రెడ్డి మృతి చెందడంతో బుధవారం రాష్ట్ర మత్స్య పాడి పరిశ్రమ, క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పార్థివ దేహంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లా రెడ్డి , మాజి యంపిటిసి మౌలాలి తదితరులు ఉన్నారు.

## అదనపు కొనుగోలు కేంద్రాలకు స్థల పరిశీలన

**మాగనూర్ నవంబర్ 12 (జనం సాక్షి) :** మాగనూరు మండలంలో వరి ధాన్యం అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్ ఆదేశాలతో మండల అధికారులు బుధవారం స్థలాలను పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు మంగళవారం మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు అదనపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల విజ్ఞప్తి చేశారు. రైతుల వినతిని మన్నించి మాగనూరు,కృష్ణా మండలం లోని అన్ని వరి కొనుగోలు కేంద్రాలకు సబ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని మాగనూర్ తహశీల్దార్, వ్యవసాయ అధికారిలను ఆదేశించారు. దాంతో అధికారులు స్థలం వెరిఫికేషన్‌కి పంపించి చర్యలు చేపట్టారు. రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ సబ్ సెంటర్‌లు ఏర్పాటు కు కృషి చేసినందుకు మాగనూర్ మండల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# దేశ సమైక్యతకు ప్రతీక వల్లభాయ్ పటేల్







నగరం మార్మోగింది. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంపీ రఘునందన్ రావు జ్యోతి వెలిగించి ప్రారం భించారు. వందేమాతరం గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ తో పాటు దేశానికి స్వాతంత్రం సిద్ధించిన 100వ సంవత్సరం 2047 వరకు భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన సమయంలో భారతదేశ 536 సంస్థానాలతో చిన్న చిన్న ముక్కలుగా ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం ఉండి ప్రత్యేక రాజ్యాలుగా ఉండేదని ఆ సంస్థానాలన్నిటిని భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. అన్ని సంస్థానాలు భారతదేశంలో విలీనమైనప్పటికీ మన హైదరాబాద్ సంస్థానం తోపాటు కాశ్మీర్ భారతదేశంలో విలీనం కాలేదని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం కోసం ఆపరేషన్ పోలో నిర్వహించి 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారతదేశంలో హైదరాబాద్ సంస్థనాన్ని విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు. దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయని, ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి యువత దేశ సేవలో ముందుండాలని ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ, ప్రభుత్వ అధికారులు ఆయన స్ఫూర్తిని తమ కర్తవ్యాల్లో ప్రతిబింబించాలని పిలుపునిచ్చారు. 1947లో దేశాన్ని ఏకం చేసిన సర్దార్ పటేల్ స్ఫూర్తిని ప్రతి భారత పౌరుడు గుండెల్లో దాచుకోవాలని సూచించారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని, అధికారులు ప్రజల్లో దేశభక్తి, ఐక్యతా భావాన్ని నింపేందుకు కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తిని పెంపొందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏక్ బారత్ ఆత్మనిర్భార్ భారత్ పేరట ఈ యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. దేశ సమగ్రత కోసం భావితరాల కు స్వతంత్ర సంగ్రామంలో మహనీయులు చేసిన కృషిని తెలియజెప్పడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం" భారతదేశ బలమని, మన అందరం ఈ దేశానికి వరమని గుర్తిస్తూ సమైక్యతతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎం.రంజిత్ రెడ్డి, జిల్లా యువజన అధికారి, మై భారత్, మోయాస్, గోల్, జిల్లా యువజన అధికారి ఖాసీం బేగ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోట్రైనీ కలెక్టర్లు దీపికా, ప్రతిభ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి అవకాశాలు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 12 (జనం సాక్షి)**
క్రైస్తవ మైనారిటీ యువతకు సోలార్ పానెల్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్,టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని గద్వాల,ఐజ మున్సిపాలిటీలలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఆసక్తి గల దరఖాస్తు దారులు తమ దరఖాస్తులను సంబంధిత ధృవపత్రాలతో ఈ నెల 15వ తేదీ లోపు సమర్పించవలసిందిగా సూచించారు. దరఖాస్తుదారులు క్రైస్తవ,రోమన్ క్యాథలిక్,ఆంగ్లో-ఇండియన్ మతానికి చెందిన బిసి-సి సర్టిఫికేట్ కలిగినవారై ఉండాలి. వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల లోపు, మున్సిపాలిటీ పరిధిలో రూ.2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఆధార్ కార్డు తప్పనిసరి, ఎంపిక చేసిన కోర్సు ప్రకారం కనీస విద్యార్హత కలిగి ఉండాలి. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 7013032567 ను సంప్రదిం చవచ్చు లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, ఐ డి ఓ సి కాంప్లెక్స్, రూమ్ నం. ఎఫ్ 8 నందు ఆఫీస్ పని వేళల్లో సంప్రదించవలసిందిగా ఆమె సూచించారు.

## ఢిల్లీ పేలుడుకు కారణమైన వారిని ఉరితీయాలి

**బిజెవైయం ల జిల్లా కార్యదర్శి మంజునాథ్**



**మక్తల్, నవంబర్ 12 (జనంసాక్షి)**
ఢిల్లీలో ఎర్రకోటకు సమీపంలో కారు పేలుడుకు పాల్పడి అమాయక ప్రజల ప్రాణాలు తీసిన వారిని గుర్తించి వెంటనే ఉరి తీయాలని బిజెవైయం జిల్లా కార్యదర్శి ఆర్. మంజునాథ్ ఒక ప్రకటనలో కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి దుశ్చర్యలకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**సీఐ రామ్ లాల్**



**మక్తల్, నవంబర్ 12 (జనంసాక్షి)**
నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదే శాల మేరకు జిల్లాలోని మక్తల్ సర్కిల్ ఇన్స్ఎక్టర్ రామ్‌లాల్ ఆధ్వర్యంలో బుధవారం ఆటో, జీప్, బొలెరో, ఇతర ట్రాన్స్‌పోర్ట్ వాహ న డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామ్‌లాల్ మాట్లాడుతూ ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వాహనాలు వాటి కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకువెళ్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్య చర్యలు డ్రైవర్లకే కాకుండా ప్రయాణికులకు కూడా ప్రాణహానికరమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, వాహనాల సరైన మెయిం టెనెన్స్ చేయాలని, ఓవర్‌లోడ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలాగే మితిమీరిన వేగంతో వా హనాలు నడపరాదని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎవరైనా వాహ నాలలో కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకువెళ్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని, తక్షణమే వాహనాలను సీజ్ చేయడ మో, వారి లైసెన్స్‌లను రద్దు చేయడమో జరు గుతుందని సీఐ డ్రైవర్లను హెచ్చరించారు. అలాగే ప్రజలు కూడా తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచు కుని ఓవర్‌లోడ్ వాహనాల్లో ప్రయాణించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, డ్రైవర్ల సంఘ ప్రతినిధులు, పలువురు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వారోత్సవాలను విజయ వంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 12(జనం సాక్షి):**
నారాయణ పేట జిల్లాలో ఈ నెల 12 నుంచి 19 వరకు నిర్వహించే వయో వృద్ధులవారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తో కలిసి వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి19 వరకు వారం రోజుల పాటు వారోత్సవాలు కొనసాగుతా యని ఆమె తెలిపారు. జిల్లాలోని వయో వృద్ధులు వారోత్సవాలలో భాగ స్వాములు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డీపీఆర్వో రషీద్, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ శైలజ, ఎఫ్ఆర్ఓ సాయి, డీసీపీవో కరిష్మా పాల్గొన్నారు. కాగా వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12న ప్రారంభోత్సవ వేడుక, 13 న వయో వృద్ధులకు ఆటల పోటీల వినోదాల కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరం, 15న వాకతాన్ సీనియర్ సిటిజన్ హక్కుల పై అవగాహన ర్యాలీ, 17న జిల్లా స్థాయి లో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల అవగా హన కార్యక్రమం, 19న జిల్లా స్థాయిలో అంతర్జా తీయ వృద్ధుల దినోత్సవం నిర్వహణ తో వారోత్స వాలు ముగుస్తాయని ఎఫ్ఆర్ఓ సాయి తెలిపారు.



**19 వరకు వయోవృద్ధుల వారోత్సవాలు**
**- జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి**

**సంగారెడ్డి ప్రతినిధి,నవంబర్ 12 (జనం సాక్షి)**
ఈనెల 12 నుండి 19 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి లోని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ ఈనెల 12 నుండి 19 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలు సీనియర్ సిటిజన్స్, తల్లిదండ్రులు ,వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, సీనియర్ సిటిజన్ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. సంక్షేమ చట్టం గురించి అందరికి అవగాహన అవసరమని తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లల వలన ఎదుర్కొంటున్న సమస్యల కొరకు వృద్ధుల పోషణ మరియు సంరక్షణ కొరకు ప్రత్యేకమైన టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సూర్య రావు, వయో వృద్ధుల, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, వయో వృద్ధులు, దివ్యాంగులు,ట్రాన్స్ జెండర్స్ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు విజయ రావు, అశోక్ కుమార్, సంగయ్య, కృష్ణ ,సత్తయ్య, నరసింహారెడ్డి, ఖాదర్, మైనుద్దీన్ పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మానవపాడు, నవంబర్ 12 (జనం సాక్షి)**
భూభారతి, సదా బైనామా దరఖాస్తులను పెండింగ్లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మానవపాడు మండల కేంద్రంలోని.. తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాల యంలోని పలు దస్త్రాలను పరిశీలించారు. మండలంలో 508 సాదా బైనామా, 60 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉండడంతో వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. కార్యాలయంలో మిగిలిన కార్యకలాపాలు సజావుగా చేస్తున్నడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ, ఉప తాసిల్దార్ కరుణాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : సిఐటీయు




**గద్వాల నవంబర్ 12 జనంసాక్షి**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహాసభల వాల్ పోస్టర్‌ను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. బీచుపల్లి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఈనెల 18న వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు జరుగుతు న్నాయని మహాసభలలో వైద్య,ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై గత మూడు సంవత్సరాలలో చేసిన పోరాటాలను చర్చించుకుని, భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసుకుంటామని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు భర్తీ చేయకపోవడంతో అదనపు పనిభారాలతో ఉద్యో గులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని విమర్శించారు.రాష్ట్ర మహాసభల లో ఉద్యోగ కార్మిక సమస్యలపై సమగ్ర చర్చ జరిపి భవిష్యత్తు పోరాటాలు రూపొందిస్తామని అన్నారు.రాష్ట్ర మహాసభలకు జిల్లాలోని వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మణికంఠ,శివ,హరి, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సెల్ ఫోన్లు యజమానులకు అందజేత

**మల్దకల్ నవంబర్ 12 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం వివిధ గ్రామాలకు చెందిన యజమానులకు ఫోన్లను రికవరీ చేసి బుధవారము పోలీస్ స్టేషన్లో వారికి అందజేశారు. సిఈఐ ఆర్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లు దరఖాస్తు చేసుకోగా పోలీసులు వాటిని రికవర్ చేసి అందజేశారు.





# బీకేఆర్ ఫౌండేషన్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు మంత్రి ప్రశంసలు

**మక్తల్, నవంబర్ 12 (జనంసాక్షి):**
బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకిష్ట రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మక్తల్‌లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, నేరెడ్‌గమ్ మఠం పంచమసిద్ధ లింగేశ్వరస్వామి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ "మానవ సేవే మాధవ సేవ" అనే స్ఫూర్తిని బీకేఆర్ ఫౌండేషన్ నిరూపిస్తోందని, భవిష్యత్తులో ఇలాంటి మెడికల్ క్యాంప్‌లను మరిన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మరింత సేవ చేయాలని బాలకృష్ణారెడ్డిని కోరారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో ప్రజలకు ముఖ్యంగా 7 రకాల ఉచిత వైద్య సేవలు అందించారు. అంతేకాకు ండా వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. బీకేఆర్ ఫౌండేషన్ అధినేత గవినోళ్ళ బాలకిష్ట రెడ్డి ఈ క్యాంప్‌ను విజయ వంతంగా నిర్వహించగా, ఆయన చేసిన ఈ సేవలను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరితో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అభినందించారు.

# దివ్యాంగులు, వృద్ధుల సమస్యలపై ప్రత్యేక ప్రజావాణి

**– జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12(జనం సాక్షి):**
వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో గతంలో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం అర్బన్ తహిసిల్దార్ కార్యాలయంలో ప్రతినెలా మొదటి బుధవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన రెండవ బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి ఆమె వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను శ్రద్ధగా విని, ఫిర్యాదులను స్వీకరించి, మొదటి ప్రాధాన్యతగా పరిష్కరించా లని సంబంధిత అధికారులను ఆమె ఆదేశిం చారు. ఈ సందర్భంగా 20 మంది దివ్యాం గులు, 7 గురు వృద్ధులు తమ సమ స్యల వినతీ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వారం రోజులు నిర్వహించే కార్యక్రమాల పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, నాగభూషణం, రాజసింహుడు, శివ్వన్న పంతు లు, అంజయ్యాచారి, పాండురంగం, నాగేంద్రస్వామి, తదితరులు పాల్గొన్నారు.





# జంట నగరాల ఆటల పోటీలలో కురుమల ప్రభంజనం

**చేర్యాల(జనంసాక్షి) నవంబర్ 12 :** హైదరాబాద్ జంట నగరాల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఆటల పోటీలలో చేర్యాల ప్రాంతానికి చెందిన శేరి లింగంపల్లి (పాపిరెడ్డి కాలనీ) కురుమ యువత పాల్గొని క్రీడల్లో నైపుణ్యాన్ని చూపారు. వీరి సామర్థ్యానికి ప్రాతినిధ్యమైన గద్దం కనకరాజు కురుమకు శేర్లింగంపల్లి కాలనీ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పరిసర ప్రాంతానికి చెందిన చందానగర్ పాపిరెడ్డికలనీ వాసులు కుర్మ యువకులు కొల్లె కృష్ణా, మ్యాక అంజిబాబు, పుల్ల అశోక్, కాసు మహేష్, చెట్కూరి రాజు, బోడపట్ల నవీన్, బొమ్మ శేఖర్ పాల్గొని విజయం సాధించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బాల నర్సయ్య చేయూత





**చేర్యాల(జనంసాక్షి) నవంబర్ 12 :** చేర్యాల పెద్దమ్మ గడ్డ జెడ్పిఎస్ఎస్ విద్యార్థులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య సహకారంతో బుధవారం పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మద్యం గంజాయి వంటి వ్యసనాల బారిన పడకుండా కష్టపడి చదవాలని జీవితంలో ఉన్నస్థాయికి చేరి తల్లిదండ్రులకు పాఠశాలకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యకు ఎలాంటి అవసరం వచ్చిన తన సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. భారాస నాయకులు శివగారి అంజయ్య, భూమిగారి రాజేందర్, రామగాళ్ల నరేష్, దామోదర్, ఒగ్గు శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సై వీరబాబుకు సన్మానం

**చారకొండ నవంబర్ 12 (జనంసాక్షి)**

చారకొండ మండలం నూతన ఎస్సై వీరబాబును లంబాడ హక్కుల పోరాట సమితి ప్రతినిధులు బుధవారం కలిసి పూలమాల శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామావత్ సాయికుమార్ ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్,పుల్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి సాయిరాం, కోశాధికారి పవన్ నాయక్,కార్యదర్శి కొర్ర గోపి నాయక్, సీనియర్ నాయకులు కొర్ర బీమ్లా నాయక్,నూర్యాల్ నాయక్, బలరాం నాయక్, నేనావత్ జూమ్ లాల్ నాయక్,రామావత్ మున్న, ప్రశాంత్ నాయక్, హరి నాయక్, రూప్ సింగ్ నాయక్,హనుమంతు నాయక్,రమేష్, బీమ్దాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

అన్ని సెంటర్లలో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలి - అన్ని మిల్స్ వద్ద ఒక రెవెన్యూ అధికారి ద్వారా పర్యవేక్షణ - అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 12 (జనం సాక్షి):** జిల్లాలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రల నిర్వహణపై అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూ చనలు చేస్తూ ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని, జిల్లాలో ప్రస్తుతం వాతావరణ అనుకూల ప్రభావంగా ఉన్నందున కొనుగోలు వేగం పుంజుకుని రైతులకు లబ్ధి చేకూర్చాలన్నారు. 69 రైస్ మిల్లుల వద్ద ఒక రెవెన్యూ ఆఫీసర్ నియమించి లారీల దిగుమతి పర్యవేక్షణ చేసే విధంగా కార్యాచరణ తయారు చేయాల న్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం స్టాక్ ఉన్న టార్పలిన్ వివరాలను సమగ్ర సమాచారంతో ఫార్మాట్ రూపొంది ంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలను పెంచి వేగంగా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్ ఉన్న మండలాలలో రైతులు ధాన్యం శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. రవాణా లారీల విషయంలో సంబంధిత ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమన్వ యంతో ముందుకు పోవాలన్నారు. సీఎంఆర్ పెండింగ్ విషయంలో పౌరసరఫరాల అధికారులు దృష్టి సారించాల న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డిఏపిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధి కారి, దేవకుమార్ ,జిల్లా పౌర సరఫరాధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవాయిలో సమస్యల తిష్ట

- ఎస్సీ కాలనీలో అస్తవ్యస్తంగా మారిన రహదారి



**మల్దకల్ నవంబర్ 12 (జనంసాక్షి)**

మండల పరిధిలోనిఅమరవాయి గ్రామంలోనిసమస్యలు తిష్ట వేశాయని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు.బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 250మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు మాత్రమే పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని,కంప్యూటర్ వసతులు ఉన్నా ఇన్స్ట్రక్టర్ లేని దుస్థితి నెలకొందని, తెలిపారు.మంగంపేట,అడవి రావులచెరువు, సద్దలోనిపల్లి మూడు గ్రామాలకు వెళ్లే రహదారి వాహనదారులకు, పాద రక్షకులకు మోకాలి లోతు మురుగు నీరు చేరడంతో కుంటను తలపిస్తోందని, నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ (ఇన్స్ట్రక్టర్) బోధకుడిని నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాటసమితి జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల అధ్యక్షుడు బి.విష్ణు, మండలనాయకులు లక్ష్మన్న,భూపతి నాయుడు, గోపాల్,మీసాలకిష్టన్న, కేటీ రామకృష్ణ,రమేష్, గోపాల్, ఆడివిఆంజనేయులు గ్రామ నాయకులు ఎస్.ఆంజనేయులు, మల్దకల్, లక్ష్మన్న,వడ్డే నరసింహులు, ఈడిగ కృష్ణయ్య గౌడ్, తిమ్మప్ప,మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న,తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనంపై రైతులకు అవగాహన

- నోడల్ అధికారి పుష్పవల్లి

**శివ్వంపేట నవంబర్ 12 జనంసాక్షి:**

రైతులు వ్యవసాయంలో మేలు రకమైన వరి విత్తనాలను మాత్రమే రైతులు సాగు చేయాలనీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ పరిశోధన కేంద్రం నోడల్ అధికారి పుష్పవల్లి పిలుపునిచ్చారు. నాణ్యమైన విత్తనము – రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల వ్యవసాయ శాఖ అలాగే జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తల ఆధ్వర్యంలో వరి పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో నోడల్ అధికారి పుష్పవల్లి వరి పంటకి సంబంధించి ఎంటీయూ 1010 రకాన్ని స్థానిక వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రైతులతో మాట్లాడుతూ ఈ నాణ్యమైన విత్తనంతో పంటలు సమృద్ధిగా పండించి, తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలనే మహోత్తర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ప్రతి మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి విత్తన కిట్లు అందజేశామని ఈ నాణ్యమైన విత్తనాలను రైతులు తమ పొలాల్లో పండించి తద్వారా పండిన విత్తనాల్ని ఇతర రైతులకు చేరవేసేలా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. ఇది విత్తన లభ్యతను పెంచడమే కాకుండా నాణ్యమైన విత్తనంపై అవగాహన కల్పించుటకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు వందన, రవి వర్మ, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 17న చలో ఇందిరా పార్క్

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 12 (జనం సాక్షి)**

ఈనెల 17న పెన్షనర్ల సమస్యల కొరకై ఇందిరాపార్క్ దగ్గర ధర్నా జేఏసీ సమక్షంలో నిర్వహిస్తున్నామని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ బాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 డి ఏ పెండింగులు ఉన్నాయని,మెడికల్ బిల్లులు 2024 మార్చ్ నుండి రిటైర్ అయిన వారికి జీపిఎఫ్ రావలసిన బెనిఫిట్స్ ఇవ్వలేదనీ, రెండేళ్ల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సమస్యలన్నీ తీరుస్తామని, రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు పెన్షన్ బెనిఫిట్స్ గాని జిపిఎఫ్‌కు సంబంధించిన దాచుకున్న డబ్బులు గానీ, సమస్యలన్నీ పెండింగ్లో పెట్టడం జరిగిందనీ, ధర్నాలు చేసిన ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నదనీ, ఈసారి జెఏసి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ దగ్గర పెన్షనర్ల కుటుంబ సభ్యులతోపాటు ధర్నా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప డబ్బులు రాకముందే చనిపోవడం జరుగుతుందనీ ప్రభుత్వానికి మన సమస్య అంటే చీమకుట్టినట్లు కూడా లేదనీ ,ఏదో ఒకటి తేల్చుకుందాం అని ఆయన ఈ సందర్భంగా



అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు అబ్దుల్ బాబు తో పాటు ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్, ఎండి సుభాన్ లు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 12(జనం సాక్షి):** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవడం కంటే అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి.వినీత్ అన్నారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాల ను స్వీకరించి, వారితో మరి కొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని అన్నారు.

ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజ లందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముం దనీ ఒక ప్రకటనలో సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న తీరు,సైబర్ నేరాలకు ప్రజలు గురైతున్న విధానం , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ పామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇన్‌స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్‌లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపుకు యడ్ చేస్తారని, వారు అంతకు ముందు పెట్టినా ఇన్వెస్ట్మెంట్, వచ్చినా ప్రాఫిట్‌కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపులో షేర్ చెయ్యగా వాటిని నమ్మి మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరుగు తుందని తెలిపారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యాలని తెలిపారు.

ఆలస్యం విషం అత్యాశ కొంప ముంచుతుందనే నానుడి మాటలను మనసా వాచా కర్మణా నమ్మండిఅని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్ ను హోల్డింగ్ చెపించడం, గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని అన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

**- మండల పశు వైద్య అధికారి డాక్టర్ శివకుమార్**

**చారకొండ నవంబర్ 12 (జనంసాక్షి)**

చారకొండ మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ నాలుగు నెలలు పైబడిన ప్రతి పశువుకు టీకాలు వేయించాలని సూచించారు. పాడి రైతులు తమ పశు వులకు తప్పనిసరిగా టీకాలు వేయించి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పశువులకు తీవ్రమైన జ్వరం, నీరసం రావడం, నోటి నుండి తీగల వలే చొంగా కారణం, నోరు, కాల గిట్టల మధ్య పుండ్లు కొద్దిపాటి ఎండకు కూడా రోప్పడం, చూడి పశువులు ఉసురుకోవడం వంటి వ్యాధి లక్షణాలు ఉంటాయని వ్యాధి వల్ల కలిగే నష్టాలు కూడా పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం జరుగుతుం దని ఆయన తెలిపారు. రైతులకు ఆర్థిక నష్టం ఉంటాయని అన్నారు. పాలు తాగే దూడల్లో మరణాలు సంభవిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శివరాం, తదితరులు పాల్గొన్నా రు.

# కురుమూర్తి స్వామి సన్నిధిలో మాజీమంత్రి

**వనపర్తి బ్యూరో జనవరి 12 జనంసాక్షి**

పేదల తిరుపతిగా పిలువబడే, కురుమూర్తి స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో అధికారు లు, అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పాలిట ఆరాధ్యదైవం కురుమూర్తి స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. కె.సి.ఆర్ హయాములో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారని,ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదల తిరుపతిగా ప్రసిద్ధికెక్కిన, కలియుగదైవం కురుమూర్తి స్వామిఅని, కొలిచిన వారికి కొంగుబంగారం కురుమూర్తి రాయుడన్నారు. నిరంజన్ రెడ్డి వెంట మిత్రులు,బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మానవపాడు, నవంబర్ 12 (జనం సాక్షి)**

మానవపాడు మండలం, కల్వకుంట్ల గ్రామంలో.. సహకార శాఖ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బి యం సంతోష్ బుధవారం పరిశీలించారు. మొక్కజొన్న గింజలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 2400 చెల్లించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేశాక రైతులకు డబ్బులు వెంటనే చెల్లింపు జరిగేల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పర్యటనలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెట్ అధికారి, మాజీ సర్పంచు ఆత్మలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివే విద్యార్థి ఎప్పుడూ ఓడిపోరు

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి బ్యూరో నవంబర్12 జనంసాక్షి**

కష్టపడి చదివే విద్యార్థి ఎప్పుడూ ఓడిపోరని, క్రమశిక్షణ, కృషి, నిబద్ధతే విజయానికి మార్గమని,వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులనుద్దేశించి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారు నగర్ కాలనిలోని హోద్య ,కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్ ను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. పోటి పరీక్షల్లో లెక్కల పట్టు,సమయపాలన, దృష్టి కేంద్రీకరణ అత్యంత కీలకమని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీరు ఎస్సై, కానిస్టేబుల్ కావాలని లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని,ప్రతీ విజయానికి క్రమశిక్షణ, కృషి, సమయపాలన పునాదులన్నారు.

నేను కూడా మీలాగే విద్యార్థి దశలో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నానని,విజయానికి కేవలం కలలు కాదు, క్రమబద్ధమైన సాధన కావాలి. రోజూ నిర్దిష్ట సమయపట్టికతో లెక్కల సాధన చేయడం, మాక్ టెస్ట్ ల ద్వారా తన బలహీనతలను గుర్తించడం మీ లక్ష్య సాధనానికి దారి చూపుతుందన్నారు.మీరు సాధించే ప్రతి సెకను లెక్కలోకి వస్తుందని పేర్కొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తూ,మీ ప్రయత్నం శ్రమతో, నిబద్ధతతో ఉంటే పోలీసు ఉద్యోగం ఖాయమని,ప్రతి లెక్క, ప్రతి సూత్రం మీద పట్టు సాధిస్తే పరీక్ష భయం మీకు ఉండదని, అభ్యర్థులకు చదువులో నిబద్ధత, శారీరక దృఢతతో పాటు మానసిక స్థైర్యం కూడా అవసరమని వివరించారు. విద్యార్థులు ఎస్పీ ప్రసంగం ద్వారా ఉత్సాహభరితంగా స్పందించారు. రోజూ లెక్కలు సాధన చేయండి విజయం మీ చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. అనంతరం కోచింగ్ సెంటర్లో గ్రాండ్ టెస్టులో ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు అన్నదానం

**రాజాపూర్, నవంబర్ 12(జనంసాక్షి) :** మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన యువ పారిశ్రామిక వేత్త కట్ట సంతోష్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ సత్యేశ్వరా అనాథ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బంగారి వెంకటేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికీ సహాయం చేస్తూ గుడి, బడి వంటి సమాజ సేవలో ముందుంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరు వీరేష్ ,మండల నాయకులు చుక్క మల్లయ్య, అనిరుద్ చారి, చుక్క మల్లేష్ గుడ్ల శ్రీశైలం, మాలగాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిభ కనబర్చిన రేనివట్ల విద్యార్థులు

**మద్దూరు నవంబర్ 12 (జనం సాక్షి)**
చదువుల పండుగలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మండల స్థాయిలో క్విజ్, స్పెల్, అనర్గళంగా తెలుగు ఇంగ్లీష్ చదువుట పోటీలు నిర్వహించారు. ఇందులో రెనివట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని క్విజ్ పోటీలో ఉన్నత పాఠశాల విభాగంలో ద్వితీయ స్థానం, స్పెల్ బి లో మండల స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశం తో వారికి చదువుతోపాటు మిగితా విషయాలను కూడా బోధిస్తామని దీనికి సహకారం అందించిన ప్రతి ఒక్క ఉపద్యాయునికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత, ఇతర గ్రామ పెద్దలు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య,బాలరాజ్,బ్రహ్మయ్య, సాయి కుమార్, భాను ప్రకాష్, రాజేష్, సలహుద్దీన్ లు పాల్గొన్నారు.


## కుర్వ శేఖర్ పార్థివదేహానికి నివాళ్లు అర్పించిన సాయి సాకేత్ రెడ్డి



**మల్దకల్ నవంబర్ 12 (జనంసాక్షి)**
మండల పరిధిలోని నీలిపల్లి గ్రామానికి చెందిన కుర్వ శేఖర్ మృతి చెందినఈ విషయం తెలిసిన వెంటనే బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులుఅజయ్,వెంకటేష్ , పెద్దకిష్టన్న,శేఖర్ రెడ్డి,ఎలీషా, ఆనందు రావు,ప్రవీణ్, పుష్పరాజ,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఆపరేటర్ మృతి పట్ల నివాళ్ళు

**చిన్నశంకరంపేట నవంబర్ 12 (జనం సాక్షి)** మండలంలో జాతీయ మానవ హక్కుల కమిటీ, మండల ఉపాధ్యక్షులు మంగలి లక్ష్మణ్ అంత్యక్రియలో భాగంగా గౌరవ జిల్లా పంచాయతీ అధికారి ఎన్. యాదయ్య గారులి హాజరు కావడం జరిగింది. చిన్న శంకరంపేటలో జాతీయ మానవ హక్కుల కమిటీ, మండల ఉపాధ్యక్షులు, మంగలి లక్ష్మణ్‌కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మెదక్ జిల్లా పంచాయతీ అధికారి ఎన్. యాదయ్య, చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు సిరిగద్దె దామోదర్, మండల ప్రధాన కార్యదర్శి పుట్టి అనిల్ కుమార్, చిన్న శంకరంపేట మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు, అనధికారులు, అంబాజీపేట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం మహా క్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం

**చారకొండ, నవంబర్ 12 (జనంసాక్షి)**
మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చిలువేరు శ్రీని వాసులు తన తల్లిదండ్రులు అయినటువంటి చిలువేరు మల్లప్ప మల్లమ్మ జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం శ్రీశైలం పుణ్యక్షేత్రం కు వచ్చే భక్తులకు సౌకర్యార్థము పద్మశాలి సత్రంలో బుధ వారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి శ్రీశైలం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుం దని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి శ్రీశైలం వచ్చే యాత్రికులకు మెరుగైన సేవలు అందిస్తానని ఆయన అన్నారు.యాత్రికులకు ఉచిత మందులు అందించామని ఆయన ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సత్రం అధ్యక్షులు కర్నాటి శ్రీధర్,కార్యనిర్వాహక అధ్యక్షులు జిరాపు చంద్రశేఖర్, భూత్పూర్ శంకరయ్య, సత్రం ధర్మకర్తల సభ్యులు, భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు దెబ్బతిన్న గోకారం రహదారి పట్టించుకోని అధికారులు



- రాకపోకలకు అంతరాయం
- గోకారం పై దయ చూపండి అని వేడుకుంటున్న ప్రజలు..
- బిఆర్ఎస్ నాయకులు పోలే రవి

**చారకొండ,నవంబర్12(జనంసాక్షి)**
మండలంలోని గోకారం రహదారి అకాల వర్షాలకు గుంతలమయం కావడంతో రాకపోకలకు ఇబ్బ ందిగా మారిందని బిఆర్ఎస్ నాయకులు పోలే రవి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గోకారం గ్రామం నుండి గోకారం గేటు వెళ్ళే దారిలో గోకారం వాగు గుంతల మయంగా మాడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. భారీ వర్షాలకు రైతులు, వాహనదారులు గోకారం గేటు నుండి కల్వకుర్తి, చారకొండకు నిత్యవసర సరుకుల కొరకు వెళ్లడానికి ప్రజలకు ఇబ్బందిగా మారడంతో గ్రామంలోని ఉండవలసి వచ్చిందని వారు తెలిపారు. అదేవిధంగా వర్షాలకు రోడ్డు కంకర మట్టి కొట్టకపోవడంతో అక్కడక్కడ గుంతలుగా ఉండడంతో వచ్చి పోయే వారికి ఆటంకం కలుగుతుందని రోడ్డుపై మట్టి పోయించాలని,వర్షాలు తక్కువ కావడంతో అధికారులు గోకారం పై దయ చూపి రోడ్డు మరమ్మతులు చేయించాలని అధికారులను కోరారు.

# బాబు నాయక్‌కు ప్రాణహాని జరిగితే పోలీసులే బాధ్యత వహించాలి

- అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- అక్రమ ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే రం.హర్షవర్ధన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో నవంబర్12 జనంసాక్షి**
కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు మితిపోరుతున్నాయని, పోలీస్ అధికారులు కూడా అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ బి.ఆర్.ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బీరం.హర్షవర్ధన్ రెడ్డి మండిపడ్డారు.వనపర్తి పట్టణంలో ని మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెల్లరాలపల్లి తాండలో బాబు నాయక్ కుటుంబంపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండిస్తూ జిల్లా ఎస్.పి ని కలసి పానగల్ ఎస్. ఐపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాబు నాయక్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారని,వారికి ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎద్దేచ్చగా ఇసుక అక్రమ రవాణా



జరుగుతుందని,దాని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశములో మాజీ ఎం.పి.పి శ్రీధర్ రెడ్డి,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల అధ్యక్షులు వీర సాగర్,కో కన్వీనర్ తిలక్, సుధాకర్ యాదవ్, రాజేశ్వర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే కఠిన చర్య

**మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్**



**మద్దూరు నవంబర్ 12 (జనం సాక్షి)**
మద్దూర్ టౌన్ లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహించి ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎస్ఐ తెలిపారు. బుధవారం రోజు మద్దూరు టౌన్ లో కూలీలను తరలిస్తున్న 5 గూడ్స్ వాహనాలను పట్టుకుని జరిమానా విధించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి. వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరిం చారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రవాణా నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ తెలిపారు.

# రైతులకు సకాలంలో డబ్బులు అందాలి

ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు నిర్వహణ తీరు సంబంధిత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని21,277 మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రైతులు అహర్ని శలు కాయ కష్టం చేసి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు చేసిన ధా న్యాన్ని వెంట నే మిల్లులకు పంపిం చడం జరుగుతుందని



మిల్లర్లు సహకరించి త్వరి తగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని వెంటనే లారీలను పంపించాలని సూచిం చారు. వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం.. తేమ, తాలు చూసు కొని వెంటనే తూకం చేయాలని సూచిం చారు. అంతేకాకు ండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్‌లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌం ట్‌లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, వరిగుంతం సొసైటీ సీఈఓ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య సంబంధాన్ని బాలోపేతం చేయడానికి కృషి

**- ఊరుకొండ పేటలో కమ్యూనిటీ పోలీసింగ్**

**- హాజరైన ఊరుకొండ ఎస్ఐ కృష్ణ దేవ**

**ఊరుకొండ నవంబర్ 12, (జనం సాక్షి)**

కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం అనేది పోలీస్ శాఖ ప్రజల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడానికి, నేరాలను తగ్గించడానికి, ప్రజలకు భద్రతా సేవలను మరింత సమీపంగా కల్పించడానికి రూపొందించిందే సామూహిక కార్యక్రమం అని ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మండలంలోని ఉరుకొండ పేట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తూ, సీసీటీవీల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ,



మహిళా భద్రత, సైబర్ నేర నిరోధం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నమనీ, ఇటీవల కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను సమీక్షిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. కార్యదర్శి ఇబ్రహీం, గ్రామ స్తులు అబ్దుల్ సామి ,వహీదోద్దీన్ మనోహర్ రెడ్డి, యువకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన





దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రైతుల విజ్ఞప్తిని సంబంధిత మార్క్ఫెడ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైతే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. వెనుకబడిన విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థం చేసేందుకు ప్రారంభించిన కంప్యూటర్ తరగతుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం చిన్నంబావి మండల పరిధిలోని వెలుగొండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఐ ద్వారా బోధన చేసేందుకు తరగతి గదుల్లో సరిపడు కంప్యూటర్లతో పాటు, అంతరాయం లేని ఇంటర్నెట్ సౌకర్యం కూడా కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో పీఎం శ్రీ కింద చేపడుతున్న కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పాఠశాలలో అటెండెన్స్ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.

**భూభారతి రెవెన్యూ దరఖాస్తు పై క్షేత్రస్థాయి విచారణలో పాల్గొన్న కలెక్టర్**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామానికి చెందిన 10 మంది రైతులు రెవెన్యూ రికార్డుల్లో భూమి తమ పేరిట ఎక్కలేదని భూభారతి రెవెన్యూ సదస్సులో అర్జీ పెట్టుకున్నారు. 201 సర్వేనెంబర్ లో 7 ఎకరాల 26 గుంటల భూమికి సంబంధించి వారు పెట్టుకున్న



అర్జీకి సంబంధించి కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేశారు. అర్జీదారుల సమస్యపై రికార్డులను పరిశీలన చేసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లిన కలెక్టర్ కు వెల్టూరు గ్రామ ప్రజలు తమ గ్రామంలో మద్యపానం నిషేధం కొరకు తీర్మానం చేసినట్లు కలెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ కే శ్రీనివాస్, ఏవో డాకేశ్వర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, స్థానిక మండల నాయకులు కళ్యాణ్ రావు, సీఈవో నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, జగదీష్, ధర్మేందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

**తూప్రాన్ నవంబర్ 12 (జనం సాక్షి):**

సంగారెడ్డి జిల్లా భాష మైలారం నుండి నాందేడ్ వైపు అక్రమంగా తరలిస్తున్న 340 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని జిల్లా ట్రాన్స్కో అధికారులు పట్టుకున్నారు రాసుకోవచ్చు టాస్క్ ఫోర్స్ డిఎస్పి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు నర్సింలు అజయ్ సాయికుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు

**- కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి**



**కొత్తపల్లి నవంబర్ 12 (జనం సాక్షి)**

ఉమ్మడి మద్దూరు మండల పరిధిలో బుధవారం రోజు వివిధ గ్రామాలైన మన్నాపూర్, గోకుల్ నగర్ నిడ్జింత గ్రామాల్లో మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రలను కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది కావున రైతులు దళారులకు వరి అమ్మ వద్దని సూచిస్తూ రైతులు పండించిన ప్రతి వరి గింజ కొంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాల్ వరికి రూ2389, సాధారణ క్వింటాల్ వరికి రూ 2369 ఇవ్వడం, సన్నరకం వరికి 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి బాలరాజ్, నాగేష్ , వ్యవసాయ అధికారులు, ఏపియం కృష్ణవేణి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**కొత్తపల్లి నవంబర్ 12 (జనం సాక్షి)**

ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి తాహశీల్దార్ ఆధ్వర్యంలో కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కొత్తపల్లి మండల పరిధిలో సుమారుగా 90 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప, మాజీ కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటయ్య, చెన్నూరు శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, బాల్ రాజు నాగేష్ ఆర్ఐ శ్రవణ్ కుమార్, వివిధ గ్రామాల మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల ప్రగతినీ పరిశీలించిన ఎంపీడీవో

**ఊరుకొండ నవంబర్ 12, (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. బుధవారం పర్యటనలో భాగంగా జగబోయిన్ పల్లి, బాల్య లోక్య తండా లలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి వివరాలు మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, నిర్మాణ వివరాలు కార్యదర్శులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, కార్యదర్శులు హరికృష్ణ, మహేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి మహిళా మృతి

**మల్దకల్ నవంబర్ 12(జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూరు గ్రామంలోపురుగుల మందు తాగి మహిళా ఆత్మహత్య చేసుకుంది. గోవిందమ్మ (60) అనే మహిళ క్రిమి మందు తాగి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా చికిత్స నిమిత్తం గద్వాల్ హాస్పిటల్కు ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ రాత్రి ఒంటిగంటకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.గత రెండు సంవత్సరాలు నుండి కడుపునొప్పితో బాధపడుతూ ఉండేది. బుధవారంకుమారుడు పరశు రాముడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ తెలిపారు.

# మానవత్వ ధర్మాన్ని చూపించిన సి.ఐ. శివకుమార్

**అమరచింత నవంబర్ 12 (జనం సాక్షి)**
అమరచింత మండల పరిధిలోని ఉన్న జూరాల ప్రాజెక్టుపై ఉన్న రహదారి గుంతల మయం కావడంతో ఒక ప్రయాణికుడు తండ్రి బిడ్డ మోటార్ సైకిల్పై వెళుతూ కింద పడి గాయం అవడంతో అదే సమయంలో అక్కడి నుంచి ఆత్మకూరు సిఐ శివకుమార్ సార్ వెళుతూ పడిపోయిన ఆ వ్యక్తు లను చూసి మనసు చలించిపోయి దు అది చూసిన ఆత్మకూర్ సిఐ శివకుమార్ నిత్యం జూరాల ప్రాజెక్టు రహదారిపై వందలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. గద్వాల జిల్లా నారాయణపే జిల్లా మహ బూబ్నగర్ జిల్లా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలను కంటి ముందే ఇలాంటి ఘటనను చూసి ప్రయాణికులకు మేలు చేయాలని మానవత్వ ధర్మాన్ని చాటాడు. స్థానికులు తెలిపారు. స్వయంగా సి.ఐ. కాంటాక్ట్ ను సంప్రదించి వేగంగా కంకర పోయించి గుంతలను పూడ్చారు స్థానిక ప్రజలు, ప్రయాణికులు సి.ఐ. శివకుమార్కు ఆయా పార్టీల నాయకులు వాహనదా రులు సి.ఐ. శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**మద్దూరు నవంబర్ 12 (జనం సాక్షి)**
మద్దూరు మండలంలో కడ నిధులు, మరియు ఇతర నిధుల తో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి ఉమ్మడి మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా మద్దూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. కోటి 10లక్షల నిధులతో దాదాపు పూర్తి కావచ్చిన పీఏసీఎస్ (సింగిల్ విండో) కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. చివరి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశం చారు. అలాగే రూ55 లక్షలతో నిర్మిస్తున్న మద్దూరు సీ హెచ్ సీ ప్రహరీ నిర్మాణ పనులను చూశారు. ఆస్పత్రి లోకి వెళ్ళి అదనపు వార్డులో ఫ్లోరింగ్ పనులు పూర్తి చేసి ఆ వార్డును అందుబాటులోకి తీసుకురావాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు.తర్వాత రూ30 కోట్లతో కొనసాగుతున్న మద్దూరు నుండి మోమి నాపూర్ వెళ్లే రెండు వరసల బీటీ రోడ్డు నిర్మాణ పనులను చూసి పనులు ఎందుకు ఆలస్యంగా జరుగుతున్నాయని అధికారులు, గుత్తేదారుని ప్రశ్నించారు. రోడ్డుకు ఒకవైపు ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు జరగక పోవడంతో పనులు ఆగి సాగుతున్నాయని, అలాగే మిషన్ భగీరథ పైప్ లైన్లు ఉన్న చోట కొంత సమస్యగా మారు తోందని గుత్తేదారుడు కలెక్టర్ కు తెలపడంతో



స్పందించిన కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా స్తంభాలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. అదే మార్గంలో రూ. కోటి 60 లక్షలతో వ్యయంతో నిర్మాణం అవుతున్న రేని వట్ల స్కూల్ కాంప్లెక్స్ పనులను చూశారు. పనుల్లో వేగం పెంచాలనీ, వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాత మద్దూరు మండల కేంద్రం చింతల్ దిన్నే వెళ్ళే దారి పక్కన రూ30 లక్షల నిధులతో చేపట్టిన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడ నిర్మాణ పనులకు ఇబ్బంది గా మారిన ఓ ప్రార్థనా మందిరాన్ని తొలగించే అంశంపై స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, అధికారులతో చర్చించారు. అందరూ కలిసి అక్కడే మరోచోట కొత్త మందిరాన్ని నిర్మించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్, కడ ప్రత్యేక అధికారి కోరారు. వీటితో పాటు మద్దూరు పోలీస్ స్టేషన్ చుట్టూ రూ. 60 లక్షలతో నిధులతో కొనసాగు తున్న ప్రహరీ నిర్మాణ పనులను వారు పరిశీలిం చారు. మద్దూరు మండల కేంద్రానికి సమీపంలో రూ. 6 కోట్లతో నిర్మించే ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కూడా వారు పరిశీలించారు. పీఆర్ ఈఈ హీర్యా నాయక్, డీఈఈ విలోక్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, తాసిల్దారు మహేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎంపీ ఓ, రెవెన్యూ అధికారులు, సింగిల్ విండో అధ్యక్షులు నర్సింలు పాల్గొన్నారు.

# యూడైస్ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి

**- కలెక్టర్ బి.ఎం. సంతోష్**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 12 (జనం సాక్షి)**
జిల్లాలోని పాఠశాలలకు సంబంధించిన యూడైస్ వివరాలు ఖచ్చితంగా, సమయానుకూలంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యాశాఖ పనితీరుపై జరిగిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా పాఠశా లలు, విద్యార్థులు,ఉపాధ్యాయులు,మౌలిక వసతుల కు సంబంధించిన వివరాలు యూడైస్లో నమో దయ్యే సమాచారం క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యాశాఖకు సంబంధించిన యాప్‌ల నిర్వహణ, డేటా నమోదు, పాఠశాలల పనితీరు పర్యవేక్షణలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచి ంచారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యాక్సిల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేసి,వ్యక్తిగత విద్యా మద్దతు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని పాఠశాలల స్థాయిలో సమర్థవం తంగా అమలు చేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల పఠనం, లెక్కలు,అవగాహన నైపుణ్యా లను బలపరచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న కంప్యూ టర్లు విద్యార్థుల అభ్యాసానికి ఉపయోగపడేలా వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలా, ఎ ఎక్స్ ఎల్ వంటి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా నేర్చుకునే అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు,జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఈ.డి ఎస్సీ సుషిత, సెక్టోరియల్ అధికారులు హంపయ్య, శాంతిరాజు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష



**వెల్దండ నవంబర్ 12 (జనంసాక్షి) :**
మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే బుధవారం వెల్దండ మండల పోలీసులు ఎన్ ఫోర్స్ మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ఎదుట శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేయుచుండగా మూసపేట మండలానికి చెందిన మల్లగొని గంగాధర్ గౌడ్ అనే వాహన దారుడు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టు పడ్డట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు గంగాధర్ గౌడ్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించి నట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై కురుమూర్తి పేర్కొన్నారు కల్వకుర్తి జూనియర్ సివిల్ న్యాయమూర్తి జాడ కావ్య నిందితునికి మూడు రోజులు సాధారణ జైలు శిక్ష 600 రూపాయలు జరిమానా విధించారని ఎస్సై తెలిపారు.

# ఘనంగా శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12(జనం సాక్షి):** శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద రావు,రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య, డైరీ అభివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం సి.సి.కుంట మండలం అమ్మాపూర్ గ్రామం లో పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

బుధవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కురుమూర్తి స్వామి దేవాలయం వద్ద కు చేరు కోగానే రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డిలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కురుమూర్తి ఆలయం కొండ దిగువన ఆలయ ప్రధాన రాజగోపురం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మంత్రి వాకిటి శ్రీ హరి, శాసన సభ్యులతో కలిసి మెట్ల మార్గంలో కొండ పై గల ఆలయ ప్రధాన ద్వారం వద్దకు చేరుకోగానే మంగళ వాయిద్యాలతో అర్చకులు సాంప్రదాయం ననుసరించి అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయం లో కురుమూర్తి స్వామికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకులు శాసన సభ స్పీకర్‌కు వివరించారు. అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనం అంద చేసి తీర్థ ప్రసాదాలు అంద చేశారు. దర్శనం అనంతరం రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొకటి గా నెరవేర్చేందుకు, రాష్టానికి మంచి పేరు వచ్చేలా, ప్రజా పాలన ప్రభుత్వంను మరో ఐదు సంవత్సరంలు ఉండేలా దీనించాలని,రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండేలా ఆశీర్వదించాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.డి.జానకి, ఆలయ ఈఓ మదనేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప తదితరులు ఉన్నారు.









## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి**

**నంగునూరు,నవంబర్ 12 (జనం సాక్షి) :** రైతుల నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారని అన్నారు. బుధవారం మండలంలోని నంగునూరు, గట్లమల్యాల, పాలమాకులలో గల ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవనీ స్వరూప రాణి అన్నారు. నకిలీ విత్తనాలు, లూజుగా అమ్మే విత్తనాలను వ్యాపారం చేయ కూడదని సూచించడం జరిగింది, రిజిస్టర్లు బిల్లు బుక్కులను మెయింటైన్ చేయాల ని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంగునూరు వ్యవసాయ అధికారి వి గీత తదితరులు పాల్గొన్నారు.

## పిడిస్ బియ్యం పట్టివేత

**అమీన్పూర్, నవంబర్ 12 (జనం సాక్షి)** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అధికారులు అమీన్పూర్ పరిధిలో బుధవారం పట్టుకున్నారు. అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ ప్రకారం హైదరాబాద్ కాటేదాన్ పరిధిలో సేకరించిన పిడిఎఫ్ బియ్యాన్ని జీజే 25 డబ్ల్యు 2997 గల లారీలో గుజరాత్ తరలిస్తున్నారు. అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ రింగ్ రోడ్డుపై సివిల్ సప్లై అధికారీ శ్రీనివాస తేజస్విని తనిఖీ చేసి పట్టుకున్నారు. 34.96 టన్నుల పిడిఎస్ ఉన్నట్లు గుర్తించారు. బియ్యం విలువ సుమారు రూ.10,94,400 ఉంటుందని అధికారులు తెలిపారు. బియాన్ని పటాన్చెరువు సివిల్ సప్లై గోదాంకి తరలించారు. సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## మాజీ కౌన్సిలర్ రమేష్‌ను పరామర్శించిన నామాజీ

**నారాయణపేట నవంబర్ 12 (జనం సాక్షి):** నారాయణపేట మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ రమేష్ అనారోగ్యం చెందడం వల్ల బుధవారం ఆయన ఇంటికి వెళ్ళి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావ్ నామాజీ,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పట్టణ కోశాధికారి హన్మంత్ రావు చామాకూర, మాజీ కౌన్సిలర్ ఎరుకలి రాఘవేంద్ర పరామర్శించారు. కాలికి సెప్టిక్ కావడంతో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు అండగా ఉంటామని బిజెపి నాయకులు భరోసా ఇచ్చారు.

## రోడ్డు మరమ్మతులకు ఆర్థిక సహాయం

**- టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**కొండాపూర్, నవంబర్ 12 (జనం సాక్షి)** మండల పరిధిలోని తొగరపల్లి గ్రామంలోని రోడ్డు మదా మత్తులకు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు. తొగరుపల్లి గ్రామ రైతులు ఎర్ర కాలువ దగ్గర కాన్వాయి ఆపి రైతు లు రోడ్డు విషయం నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆమె రోడ్డు మరమ్మతుల నిమిత్తం సహాయం అందజే శారు. మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల పరిధిలోని గంగారం, సైదాపూర్, అనంత సాగర్ గ్రామాలలో బాధితులను కలిసి పరమాశించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, తహసీల్దార్ అశోక్, ఎఓ గణేష్,ప్రేమ్ రాజ్, నాయకులు నర్సింహారెడ్డి, నర్సింలు, ప్రభు దాస్, శ్రీనివాస్ గౌడ్,అశోక్,రాజు, సొసైటీ డైరెక్టర్లు రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## వెల్దండ బీసీ వసతి గృహానికి డిఆర్డిఓ ఆకస్మిక తనిఖీ



**వెల్దండ నవంబర్ 12 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా డిఆర్డిఓ వెల్దండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు వంట సరఫరా చేయాలని, నాణ్య మైన ఆహారం అందించాలని ఆదేశించారు. బీసీ హాస్టల్లోని వంటగదిని, మరుగుదొడ్లను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెనూ అక్కడ బందీగా అమలు చేయాలని ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్గా చెక్ చేసుకోవాలన్నారు. మెనూ ప్రకారం గా రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని ఆదేశించారు.వసతి గృహాల్లో ఏవైనా సమస్యలుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. డిఆర్డిఓ చిన్న ఓబులేషం తో పాటు స్థానిక ఎంపీడీవో కొప్పుల సత్యపాల్ రెడ్డి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.